క్లుప్తంగా

పీఎం విశ్వకర్మ కో ఆర్డినేటర్‌గా శంకర్



మద్దూరు: కొడంగల్ నియోజకవర్గ పీఎం విశ్వకర్మ కో ఆర్డినేటర్‌గా మండల బీజేపీ అధ్యక్షుడు శంకర్‌ను పార్టీ నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, రాములు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ ఏఈపై చర్యలు తీసుకోవాలి



మరికల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న హెల్త్‌సెంటర్ భవన నిర్మాణ పనులు అధికార పార్టీ ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రారంభించిన పంచాయతీరాజ్ ఏఈపై చర్యలు తీసుకోవాలని శనివారం కాంగ్రెస్ నాయకులు ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రోటోకాల్ పాటించని ఏఈపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సూర్యమోహన్, హరీష్, మొగులప్ప, రాజు, ఆంజనేయులు, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

మద్దూరు: జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో- బేటీ పడావో స్కీంలో భాగంగా 20ఏళ్ల లోపు అమ్మాయిలు, మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ మండలంలోని డాట్ కం కంప్యూటర్ ఎడ్యూకేషలో ఇవ్వనున్నట్లు కోఆర్డినేటర్ కంరోద్దీన్ తెలిపారు. ఈ కంప్యూటర్ శిక్షణకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. రెండు పాస్‌ఫొటోలు, పదోతరగతి మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఆసక్తిగల వారు హాజరుకావాలని సూచించారు.

కట్టెలను తరలిస్తున్న డీసీఎం సీజ్



దామరగిద్ద: అనుమతి లేకుండా కట్టెలను తరలిస్తున్న డీసీఎంను దామరగిద్ద, మద్దూర్ రేంజ్ సెక్షన్ అధికారి లక్ష్మణ్ పథకం ప్రకారం పట్టుకున్నారు. మద్దెల్‌బీడ్ శివారులో వెళ్తున్న లారీని అడ్డగించి డ్రైవర్‌ను ఆరా తీశారు. మద్దూర్ ప్రాంతం నుంచి తీసుకొస్తున్నానని కర్నాటక రాష్ట్రం మంత్రాలయం వెళ్తున్నట్లు చెప్పారన్నారు. దీంతో వాహనాన్ని సింగారం సమీపంలోని పార్టెస్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు. సోమవారం పూర్తివిచారణ చేసి నిందితులపై కేసునమోదు చేస్తామని తెలిపారు.

ప్రారంభానికి సిద్ధమైన పంచాయతీ భవనం



మరికల్: మండలంలోని పల్లెగడ్డలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. రూ. 20 లక్షల నిధులతో అన్ని హంగులతో నిర్మించిన భవనం పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే మండలంలోని పంచాయతీ భవనం ప్రారంభానికి సిద్ధం చేశారు. అయితే పంచాయతీ భవనాలు నిర్మించిన సర్పంచ్‌లకు బిల్లులు రాకపోవడంతో ఆందోళనలో పడ్డారు.

పాఠశాలకు రూ.5వేలు సహాయం

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో శనివారం పేరపల్ల గ్రామానికి చెందిన జయశ్రీ, వెంకటరాములు కుమారుడు రామకృష్ణ పాఠశాల ప్రగతికోసం రూ. 5116లను అందించారు. పాఠశాలలో క్రీడా సామాగ్రి, బోధనోపకరణాలు తదితర అవసరాలకోసం ఉపయోగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పతాంజలి యోగా సభ్యులు రాజు లాహోటీ, హెచ్‌ఎం జగన్నాథరావు, ఉపాధ్యాయులు నర్సింహ, కృష్ణమ్మ, లక్ష్మణ్, రేవతి పాల్గొన్నారు.



సమష్టిగా అభివృద్ధి చేసుకుందాం

● ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ: పార్టీలకు అతీతంగా పనులు చేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.. మూడు నెలలుగా వివిధ శాఖలో జరిగిన పనులను అధికారులు సభలో వివరించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పనులను తర్వగా పూర్తిచేయాలని ఎలాంటి అసంపూర్తి పనులు ఉండొద్దని మండల సమావేశం వరకు పూర్తిస్థాయిలో పనులను చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎపీపీ పద్మిబాయి, జెడ్పీటీసీ విమల, వైస్ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

క్రిస్మస్ కిట్ల పంపిణీ

నారాయణపేట రూరల్: పట్టణంలోని ఎంబీ చర్చిలో శనివారం రాత్రి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా క్రిస్మస్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం శాలువా, పూలమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సీపీఓ గోవిందరాజన్, కౌన్సిలర్లు మహేష్, సలీం, పాస్టర్లు, సభ్యులు శివశేషమ్మ, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని చర్చిలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన కిట్‌లను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, ఖాజా, శరణ్యానాయక్, శ్రీనివాస్, రఘు, వెంకట్రాములు, వెంకటప్ప, లక్ష్మణ్, పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి



పేటలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని సద్గురు అవదూత మఠంలో ఎస్పీ బాలు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గీతాజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేసి భక్తులకు భగవద్గీత విశిష్టతను వివరించారు. పరమాత్ముడు ఆత్మజ్ఞానం బోధించిన శుభదినమని అన్నారు. అనంతరం భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించి ఇంటింటికి భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు రామజన్మ భూమి అయోధ్య నుంచి వచ్చిన కరపత్రాలు, అక్షతలను అందించారు. కార్యక్రమంలో గీతాశ్రమ సాధకులు గోవర్ధన్‌శారీ, సరాఫ్‌నాగరాజు, మహిపాల్ రెడ్డి, ఆత్మారం, దేవదత్త, నర్సింహులు, ఓంప్రకాష్, వసంత్, రామకృష్ణ, మనోహర్, బాలాజీ, విష్ణువర్ధన్, సుధాకర్, మల్లేష్, తిమ్మారెడ్డి, శివకుమార్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ సమీపంలోని ఓంకార ఆశ్రమంలో శనివారం గీతాజయంతిని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గుడెబల్లూర్ వేంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకదాసి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఉట్కూర్ ఎంపీపీ ఏల్కోటి లక్ష్మీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ నారాయణ, విజయ్‌గౌడ్, నారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ వ్యక్తిత్వానికి ప్రతీక భగవద్గీత



నారాయణపేట: భగవద్గీత నేటి మానవాళి జీవిత ఉత్తమ వ్యక్తిత్వానికి ప్రతీక అని పట్టణ సత్యసాయి సేవాసమితి సభ్యుడు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం గీతాజయంతి, వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణ భజన మండలి భక్తులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు రాములుగౌడ్, నారాయణగౌడ్ ఆంజనేయులుగౌడ్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప మాలధారులు



బయలుదేరుతున్న అయ్యప్పమాలధారులు

నారాయణపేట రూరల్ : పట్టణ శివారులోని నస్తె గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప మాలాధారులు శనివారం శబరిమలకు తరలివెళ్లారు. స్థానిక ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, అర్చన, హారతి తదితర పూజాకార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి, అన్నదానం చేసి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో మనోహర్, భానుప్రకాష్, ఉమాపతి, మోహన్, వెంకటప్ప, సుధాకర్, పురుషోత్తం, నారాయణ, రాములు, మల్లికార్జున్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

ఊట్కూరు: క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ భవనంలో క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రభుత్వం ద్వారా వచ్చిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ప్రభుత్వం కిట్లను అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, కాంగ్రెస్ నాయకులు యజ్ఞేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, శంకర్, అశోక్, అంజప్ప, బలరాం తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

మరికల్: విద్యార్థినులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని షీ టీం ఏఎస్ఐ శ్రీదేవి, హెడ్‌కానిస్టేబుల్ రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని పెద్దచింతకుంట ప్రభుత్వ పాఠశాలలో సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల్లో చదువుకునే అమ్మాయిలను ఆకాతయిలు వేధింపులకు పాల్పిడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలు సెల్‌ఫోన్ వినియోగించుకోవడం పూర్తిగా తగ్గించుకుని విద్యాపై శ్రద్ధచూపితే భవిష్యత్‌లో మంచిగా స్థిరపడుతారన్నారు. ఎక్కడైన అమ్మాయిలు వేదింపులకు గురైతే వెంటనే 100కి డయల్ చేయాలని సూచించారు.



అవగాహన కల్పిస్తున్న షీ టీం పోలీసులు

ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం



మరికల్: మండలంలోని అప్పంపల్లి గుడి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి శనివారం దాత వెంకట్రామారెడ్డి, నరేందర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులు రూ. లక్ష విరాళం అందజేశారు. ఎల్లన్నగారి సంజీవరెడ్డి, అనంత్‌రెడ్డి జ్ఞాపకర్థంగా ఆలయ అభివృద్ధికి అందజేసినట్లు వారి కుమారులు తెలిపారు. తమ గ్రామంలో జరిగే స్వచ్ఛంద సేవలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు.భజన మండలి సభ్యులు రఘుపతిరెడ్డి, చిన్నప్ప, ఆంజనేయరెడ్డి, జయపాల్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిపై ఫిర్యాదు

ఆత్మకూర్: తమతో చర్చించకుండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీని కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకున్న మండల అధ్యక్షుడు పరమేష్‌పై చర్యలు తీసుకోవాలని రేచింతల కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలకిష్టన్న, హార్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టాలు, నష్టాలను భరించామని తమ మీద పెత్తనం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని తమకు తెలియకుండా ఎలా చేర్చుకుంటారని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరుగకుండా, సొంత నిర్ణయాలు తీసుకుని పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేంద్రం, మహేష్, యాదగిరి, తిరుపతయ్య, రాములు, వెంకట్రాంరెడ్డి, నర్సింహ, రాఘవేంద్ర, ఏసు, పెంటన్న తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ రాముడి అక్షతలు చేరాలి



మద్దూరులో అక్షలతో గ్రామస్తులు

మద్దూరు: ఇంటింటికీ శ్రీరాముడి అక్షతలు చేరాలని పాలమూరు ఉమ్మడి జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ సాయినాథ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మండలానికి వచ్చిన రాముడి అక్షింతలను గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ మేరకు.. జనవరి 1 నుంచి 15 లోపు ఈ అక్షతలు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శివకుమార్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కాళప్ప, హిందు సంఘాల నాయకులు సాయిలు, భరత్, కాశీ, రామకృష్ణారెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

నర్వ: శ్రీ అమోధ్య రామమందిర తీర్థ క్షేత్రట్రస్ట్ వారు పంపించిన శ్రీరాముల వారి అక్షతల వితరణ శనివారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఒక గంటపాటు భక్తిరస భజనా గేయాలను ఆలపించారు. అనంతరం వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ జిల్లా భౌద్ధిక్ శ్రీధర్ వారినుద్దేశించి మాట్లాడారు. జనవరి 22న అయోధ్యలోని రామ మందిరంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట చేయనున్న సందర్భంగా అయోధ్యనుంచి వచ్చిన అక్షతలు, కరపత్రాలు ఇంటింటికీ చేరాలన్నారు. జనవరి 1 నుంచి జనజాగరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి అక్షతలు అందించాలన్నారు. జనవరి 22న ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజా నిర్వహించాలన్నారు. అయోధ్యలో జరిగే ప్రతిష్టాపన కార్యక్రమాలను టీవీల్లో ప్రత్యేక్ష ప్రసారం అందరు వీక్షించేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు గుజ్జుల వెంకటేష్, రవికుమార్, అర్చకులు సిద్దయ్య, నాగస్వామి, అంపయ్య, పాల్గొన్నారు.



మాగనూర్‌లో

మాగనూర్: జనవరి 22న అయోధ్యలోని రామ మందిరంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట చేయనున్న సందర్భంగా ఇంటింటికీ అక్షతలు పంపిణీ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మక్తల్ నుంచి తీసుకొచ్చిన అక్షతలు ఇతర వస్తువులను గ్రామస్తులు ఊరేగింపుగా తీసుకొచ్చి స్థానిక ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, గ్రామపెద్దలు కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, వాకిటి వాబయ్య, చెన్నప్ప, ఆంజనేయులు, పల్లె మారెప్ప, రమేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, దేవేంద్రప్ప, నరేష్, అశోక్ పాల్గొన్నారు.



నర్వ మాట్లాడుతున్న జిల్లా బౌద్ధిక్ శ్రీధర్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో జాతర సందర్భంగా ప్రత్యేకంగా ట్యాంక్ బండ్‌పై వీధిలైట్లను ప్రారంభించారు. ఈ మేరకు.. మాట్లాడుతూ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. జాతరలో కార్మికులు చెత్త చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 24 నుంచి శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఉత్సవాల్లో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లుచేయాలని కోరారు. అలాగే పట్టణంలోని శనివారం షిర్డీసాయిబా మందిరంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రంలో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలని హైకోర్టు న్యాయమూర్తి విజయభాభాస్కర్‌రెడ్డి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతిపత్రం అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కమిషనర్ బాల్‌రాంనాయక్, ఏఈ నాగశివ, రాజశేఖర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు శంశోద్దిన్, గోవర్ధన్, గొల్లపల్లి నారాయణ, కావలి తాయప్ప, ముస్టిపల్లి నర్సింహులు, సీరాంలాల్, ఎస్ఐ పర్వతాలు, కట్టసరేష్, పాల్గొన్నారు.



ట్యాంక్ బండ్ వద్ద వీధిలైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పాఠ్యాంశంపై విద్యార్థులకు అవగాహన



కోస్గిలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కోస్గి: మండలంలోని శనివారం నాచారం ప్రాథమికొన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రత్యేక్ష పరిశీలనలో భాగంగా గ్రామ శివారులోని చెరువును సందర్శించడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి నాల్గో శనివారం పాఠశాలల్లో నో బ్యాగ్ డే నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు గ్రామ శివారులోని చెరువును సందర్శించి చెరువుల్లోకి నీరు చేరే విధానం, చెరువు కింద ఆయకట్టు, చెరువు కాల్వల ద్వారా నీటిని తరలించి పంటలను సాగుచేసే ప్రక్రియతో రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు రాములు, అన్నపూర్ణ, హేమలత పాల్గొన్నారు.



మాగనూర్‌లో..

మాగనూర్: మండల పరిధిలోని గురువలింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో నో బ్యాగ్‌డేను పురష్కరించుకుని గ్రామంలో ఫీల్డ్ ట్రిప్‌కు విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం బలరాం ఆధ్వర్యంలో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వీయ అభ్యసనం చేయడానికి నో బ్యాగ్ డే ఎంతో దోహద పడుతుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులను ఇంటి నిర్మాణం అనే అంశంపై ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకెళ్లి ఇందులో ఇంటి నిర్మాణానికి ఏఏ మెటీరియల్ అవసరం, అదేవిధంగా ఇల్లు కట్టడానికి ఎన్ని రోజులు పడుతుంది. ఎంత ఖర్చువుతుంది వంటి వివిధ అంశాలను వారికి వివరించారు. కార్యక్రమంలో విద్యావాలంటరీ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



మరికల్‌లో ఏకాదశి పూజలు చేస్తున్న భక్తులు

మరికల్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పట్టణ, మండల ప్రజలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామివారికి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదలను అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రమేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

నర్వ: మండలంలోని లంకాల్ గ్రామ ప్రజలకు సింగిల్ విండో డైరెక్టర్, పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం లంకాల్‌లో తన సొంత ఖర్చులతో ఐదు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయనున్న హైమాస్ట్ లైట్స్‌ను ఆయన ఏర్పాటు పనులను పరిశీలించారు. త్వరలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేత ఈ హైమాస్ట్ లైట్స్‌ను ప్రారంభిస్తామన్నారు. ఆయనతోపాటు నాయకులు రామన్‌గౌడ్, అజిత్‌సింహారెడ్డి, లంకాల్ గ్రామ పెద్దలు తదితరులున్నారు.



హైమాస్ట్ లైట్స్ గురించి మాట్లాడుతున్న లక్ష్మీకాంత్‌రెడ్డి

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మాగనూర్: మండల పరిధిలోని మందిపల్లి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. వివరాలలోకి వెళ్తే.. గజ్జరందొడ్డి, మందిపల్లి గ్రామాల రహదారి మలుపువద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే మలుపు వద్ద ఉండటంతో వాహనాలు అదుపుతప్పి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఢీకొనే అవకాశాలు ఉన్నాయని పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటుకు మార్చాలని కోరుతున్నారు.



గడ్డివాము దగ్ధం

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని దుప్పట్‌గట్‌లో శనివారం గడ్డివాము దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి పశువుల మేతకోసం బయట నుంచి గడ్డిని కొనుగోలు చేసి తన పొలంలో గడ్డివాము పేర్చారు. సమీప పొలంలో పంట కోసిన తర్వాత మంటపెట్టారు. ఆ మంట కాస్తా గడ్డివాము దగ్గరకు వచ్చి అంటుకున్నది. దీంతో గడ్డివాము దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు.